

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మధుయాష్కీగౌడ్

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక సతమతమయ్యే నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు మధుయాష్కీని సంప్రదించగా వారికి సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తుచేయించి, మంజూరైన చెక్కులను గురువారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషిచేస్తోందన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ కోదండరామ్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు రూ.32,500, నాగోల్ డివిజన్ ఆనంద్‌నగర్‌కు చెందిన షేక్‌చాంద్‌కు రూ.60వేలు, బీఎన్ రెడ్డినగర్‌కు చెందిన హాస్సేన్ బీకు రూ.51వేలు మంజూరు కాగా వారికి చెక్కులను మధుయాష్కీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి.వెన్నెల, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెత్త నుంచి విద్యుత్ తయారీని వివరిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి

స్కిల్ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని లింగోజీగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్, సరూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9వ తరగతులకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులను గురువారం స్వయంగా మూడు బస్సుల్లో జవహర్‌నగర్‌లోని డంపింగ్‌యార్డుకు తీసుకెళ్లి చెత్తను వేరు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామ్‌కీ ఇన్‌చార్జి వేణు, కృష్ణ, ఉపేందర్, పలుసం శ్రీధర్‌గౌడ్, కందికంటి శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శివగౌడ్, నరేష్ ముదిరాజ్, రోహిత్ , నరేందర్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ప్రణీత్



అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా పిగ్లిపూర్ గ్రామానికి చెందిన తుమ్మల ప్రణీత్‌యాదవ్ ఎన్నికయ్యారు. 2 నెలల క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలఫలితాలను బుధవారం విడుదల చేశారు.



యూనస్‌ను అభినందిస్తున్న కాంగ్రెస్ నేత దేప భాస్కర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యూనస్

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన యూనస్‌ను గురువారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పార్టీ పటిష్టతకు పాటుపడాలని యూనస్‌కు దేప సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, ఒక్క భూపాల్ రెడ్డి, ఇమ్రాన్ , షఫీ, జంగారెడ్డి, అజీజ్ తదితరులు ఉన్నారు.

ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివకుమార్



మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఎన్నికల్లో భాగంగా బుధవారం వెల్లడించిన ఫలితాల్లో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కె.శివకుమార్ ఎన్నికయ్యారు. శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఓటర్లకు, పార్టీ పెద్దలకు శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడిగా సుభాన్



సరూర్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడిగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌కు చెందిన యువజన నాయకుడు వల్లపు సుభాన్‌యాదవ్ ఎన్నికయ్యారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ ఎన్నికల్లో సుభాన్ ఎక్కువ ఓట్లు సాధించి అధ్యక్ష పదవి దక్కించుకున్నారు. మొన్నటి వరకు యూత్ కాంగ్రెస్ బడంగ్‌పేట్ కార్పొరేషన్ శాఖ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన.. అంతకుముందు నాదర్‌గుల్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. తనకు ఓట్లు వేసి మద్దతు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మహేశ్వరంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని సుభాన్‌యాదవ్ చెప్పారు.

రేపు రాష్ట్ర వ్యాప్త బంద్ : సీఐటీయూ

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ శనివారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్‌ను ఆటో ట్యాక్సీ, వ్యాన్, క్యాబ్ డ్రైవర్లు కలిసికట్టుగా జయప్రదంచేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎల్బీనగర్ రింగురోడ్డు వద్ద గురువారం వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

కాంగ్రెస్ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ ర్యాలీ

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుగౌడ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌గౌడ్, పాపయ్య గౌడ్, రమాదేవి, శ్రీలత, సత్యనారాయణ గౌడ్, అరుణ్‌చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్న సన్నిధిలో కార్పొరేటర్ నర్సింహా రెడ్డి

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జునస్వామిని గురువారం మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన కొప్పుల ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరానని తెలిపారు.

ఉచిత విద్య, వైద్యం అందించడమే వీఆర్‌పీ లక్ష్యం

మన్సూరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం కల్పించాలనే దృఢసంకల్పంతో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల రాజకీయ పార్టీ(వీఆర్‌పీ) ఉద్భవించిందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్ తెలిపారు. ఈ మేరకు ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలోని నాగోల్, అలకాపురి, ఆర్కేపురం స్నేహపురికాలనీ, యాదవనగర్, గ్రీన్‌హిల్స్ కాలనీ, అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో గురువారం గడపగడపకూ వీఆర్‌పీ కార్యాచరణకు కరపత్రాలను ఇస్తూ అవగాహన కల్పించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్, పసుమాముల, పెద్దఅంబర్‌పేట్‌లోని పలు వార్డుల్లో రూ.15కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కొత్తగా వెలుస్తున్న కాలనీల్లో మౌలికవసతులను కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలుచేసి తీరుతాం అన్నారు. అర్హులైనా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఇందిరా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీరాజు, వైస్‌చైర్‌పర్సన్ సంపూర్ణవిజయశేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, డీఈఈ శివానందం, సుమంత్, మేనేజర్ కిరణ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సత్తయ్య

కొత్తగా రైతులకు రూ.2.9 కోట్ల పంట రుణాలు మంజూరు

- సహకార సంఘం చైర్మన్ సత్తయ్య

హయత్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం సమావేశం గురువారం సంఘం కార్యాలయంలో చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా 19 మంది సభ్యులను చేర్చుకున్నారు. 22 మంది రైతులకు రూ.2.9కోట్ల పంట రుణాలను మంజూరు చేశారు. మూడు నెలలకు సంబంధించిన జమ ఖర్చులను సభ్యులు ఆమోదించారు. కొత్తగా దీర్ఘకాలిక వ్యవసాయ పంట రుణాలు ఒక్కోక సభ్యుడికి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు, ఎకరం భూమికి రూ.5 లక్షల నుంచి 6 లక్షల వరకు పంట రుణం పెంచడానికి తీర్మానించి ఆమోదించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్‌చైర్మన్ కొత్త రాంరెడ్డి, పాలకవర్గం సభ్యులు లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, నర్సింగ్‌రావు, వంగేటి లక్ష్మారెడ్డి, స్వప్న, యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంఘం సెక్రెటరి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో పార్కు స్థలాల కబ్జాపై బీజేవైఎం పోరుబాట

● 19వ డివిజన్‌లోని ఆక్రమణలపై కమిషనర్‌కు ఫిర్యాదు

సరూర్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో పార్కు స్థలాలు అన్యాక్రాంతం కావడంపై బీజేపీ యువమోర్చా ఆందోళన వ్యక్తం చేసింది. సదరు ఆక్రమణలపై కఠినచర్యలు తీసుకుని వాటిని మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని కోరుతోంది. కొంత కాలంగా ఇక్కడి 31, 28, 30 తదితర డివిజన్లలోని పార్కు స్థలాలు, పబ్లిక్ రోడ్ల ఆక్రమణపై అధికారులకు పిర్యాదులు అందజేస్తూ పోరుబాట పట్టిన మోర్చా నాయకులు.. తాజాగా నాదర్‌గుల్ 19వ డివిజన్‌లోని పార్కు స్థలం కబ్జాపై అధికారులకు పిర్యాదు చేశారు. తాము ఏ పార్టీకి అనుకూలం కాదని, కబ్జాదారులు ఎవరైనా చర్యలు తీసుకోవాలని మోర్చా నాయకులు స్పష్టం చేస్తున్నారు.

టీపీఎస్ కనుసన్నల్లో కబ్జాలు?

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పార్కు స్థలాల కబ్జాలో టీపీఎస్ హస్తం ఉన్నదని, అనేక మంది రాజకీయ నాయకులు కబ్జాల్లో భాగస్వాములుగా కొనసాగుతున్నారని బీజేవైఎం బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన నాదరగుల్ 19వ డివిజన్ గాయత్రీహిల్స్‌లోని సర్వే నంబర్లు 756, 776లలో గల ఖాళీస్థలం కబ్జాపై మునిసిపల్ కమిషనర్ సరస్వతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి పార్కు స్థలంపై కన్నేసిన కొందరు రాజకీయ నాయకులు దర్జాగా భవనాల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా టీపీఎస్ పట్టించుకోవడంలేదని, ఆయన కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు గాయత్రీహిల్స్‌తోపాటు ఇతర డివిజన్లలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, పార్కు స్థలాల కబ్జాను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్చా నాయకుడు మల్లెల మహేందర్, కాలనీవాసి పవన్ తదితరులు ఉన్నారు.

స్విమ్మింగ్‌పూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : ఎమ్మెల్యే



జయకృష్ణా ఎన్‌క్లేవ్‌కాలనీలో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని జయకృష్ణా ఎన్‌క్లేవ్ కాలనీలో గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పర్యటించారు. కాలనీలో 3వేల గజాల స్థలంలో రూ.8కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్విమ్మింగ్‌పూల్, షటిల్‌కోర్టు, ఇండోర్‌జిమ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. స్విమ్మింగ్‌పూల్ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతగా స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. అత్యధికంగా స్విమ్మింగ్‌పూల్స్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్నట్లు, త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఎన్‌రెడ్డి డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిహిల్స్‌లో సీపీఐ సభ్యత్వ నమోదు

సరూర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్‌లో గురువారం సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బాలాపూర్ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు జర్పుల శివనాయక్, జాజుల అంజయ్య, బండ యాదమ్మయాదవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించాలి

సరూర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని ప్రగతినగర్, సాయినగర్ కాలనీల్లో గల శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేతలు అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం పార్టీ మీర్‌పేట్ శాఖ ప్రధానకార్యదర్శి కోడూరు సోమేశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు మునిసిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింహ, కాశీరామ్, గోపీనాథ్ పాల్గొన్నారు.

బాలుడిని చేరదీసి.. తల్లిదండ్రులకు అప్పగించి..



బాలుడికి ఆహారం తినిపిస్తున్న మీర్‌పేట్ పోలీసులు

సరూర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగాలేని ఓ బాలుడు(8) బుధవారం రాత్రి మీర్‌పేట్ పీఎస్ పరిధిలోని జిల్లెలగూడ లలితానగర్ చౌరస్తా వద్ద అయోమయంగా తిరుగుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో మీర్‌పేట్‌పోలీసులు అక్కడకు చేరుకుని, బాలుడిని చేరదీశారు. ఆ తర్వాత నందనవనం బస్తీకి చెందిన బాలుడి కుటుంబ సభ్యులు తమ అబ్బాయి తప్పిపోయాడని తెలుసుకుని, పీఎస్‌లో ఉన్నాడనే సమాచారంతో అక్కడకు వెళ్లారు. దాంతో పోలీసులు బాలుడిని వారికి అప్పగించారు.

తెలంగాణ తల్లి రూపం మారిస్తే ఊరుకోం



గతంలో రూపొందించిన తెలంగాణ తల్లి, భారత మాత నమూనా చిత్రాలను ప్రదర్శిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు

పంజాగుట్ట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తున్నారని, తెలంగాణ తల్లి రూపం మార్చే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆరోపించారు. తెలంగాణ తల్లి కిరీటం, బతుకమ్మ తీసేస్తామని అనడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు సీహెచ్.ఉపేంద్ర, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్తి నరసింహ, విద్యాసాగర్‌లతో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అస్తిత్వంపై దాడిచేసి నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సమైక్యవాదుల కనుసన్నల్లో ప్రజాపాలన చేస్తున్న సీఎం తెలంగాణ అస్తిత్వంపై జరిపే దాడిని ఖండిస్తున్నామని అన్నారు. మూడు కోట్లకు పైగా ఉన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అస్తిత్వానికి ప్రతి రూపమే తెలంగాణ తల్లి అన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పుట్టిందే తెలంగాణ తల్లి అన్నారు. తెలంగాణ తల్లి రూపం మార్చే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలన్నారు. తెలంగాణలో సమృద్ధిగా పండే పంటలు, బతుకమ్మ, పట్టువస్త్రాలు ధరించి వైభవంగా చూపాలని ఆలోచన చేశారు. రూపాన్ని మారిస్తే మాత్రం ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కేబినెట్ మంత్రులకు కూడా తెలియకుండా రహస్యంగా విగ్రహం తయారు చేయిస్తున్నారని, ఎందుకీ రహస్యం అన్నారు. తెలంగాణ తల్లి రూపం తెచ్చిన సమయంలో ప్రొఫెసర్ కోదండరామ్ కూడా ఉన్నారు. ఇప్పుడు మారుస్తామని చెప్తే ఎలా? కాకతీయ తోరణం, చార్మినార్ కూడా తీసేస్తామని అంటున్నారు. విగ్రహం రూపం మారుస్తుంటే కోదండరామ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చరిత్ర మీద అవగాహన లేకనే రేవంత్‌రెడ్డి అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు రోజూ అవగాహన

- టీటీఐ ఇన్‌స్పెక్టర్ అర్జున్

కొత్తపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రోజూ విద్యాసంస్థల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ అన్నారు. గురువారం ఎల్బీనగర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్ నుంచి 52 మంది బడి పిల్లలు ఎల్బీనగర్ ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాపూర్, బైరామల్‌గూడ, ఎల్బీనగర్ మజీద్‌గల్లీ, హయత్‌నగర్ ప్రాంతాల్లో విద్యాసంస్థల్లో టీటీఐ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. 13 కార్యక్రమాల్లో 1075 మంది విద్యార్థులకు ప్రమాదాల నివారణకు నిబంధనలను పరిచయం చేశారన్నారు. పార్కును సందర్శించిన విద్యార్థులకు పార్కు గోడలపై గల రంగురంగుల సైనేజీ బోర్డులపై ఉన్న ట్రాఫిక్ నిబంధనల సూచనలు, రోడ్ సైన్స్ చూపుతూ టీటీఐ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పార్కులో నమూనా సిగ్నల్ వ్యవస్థనూ పిల్లలకు చూపించారు. లెక్చర్ హాల్‌లో యానిమేషన్ చిత్రాలు, రైమ్స్ వీడియో క్లిప్స్ ప్రదర్శించారు.

హెల్మెట్ ప్రాధాన్యతను బ్యాటరీ కారులో సీటుబెల్టు ఉపయోగాన్ని, సైకిళ్లపై, స్కూటీపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ వాడకాన్ని పిల్లలకు గుర్తు చేశారు. పార్కులో పిల్లలు తలపై హెల్మెట్లు పెట్టుకుని సైకిళ్లపై సందడిచేశారు. కార్యక్రమంలో టీటీఐ విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమరవర్ధన్‌రెడ్డి, ఏఎస్‌ఐ సోమ్‌నాథ్, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ దేవస్థానంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో పాల్గొన్న జిల్లా దేవాదాయ శాఖ ఏసీ టి.శేఖర్, ఈఓ ఎస్.లావణ్య తదితరులు

హనుమాన్ దేవస్థానం హుండీ ఆదాయం రూ.57.63 లక్షలు

చంపాపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీహనుమాన్ దేవస్థానంలో గురువారం ప్రధాన ఆలయంతోపాటు ఉప ఆలయాలలోని 170 రోజులకు గాను హుండీలను జిల్లా దేవాదాయ శాఖ ఏసీ టి.శేఖర్ పర్యవేక్షణలో లెక్కించినట్లు ఆలయ ఈఓ ఎస్.లావణ్య తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో రూ.57,63,708, 183 యూఎస్ డాలర్లు, 5 యూరోలు, 200 ఓమాన్ రియాల్స్ 1 బహ్రైన్ దీనార్, 235 అరాబ్ దిర్హాంస్, 10ఆస్ట్రేలియా డాలర్లు, 75 న్యూజిలాండ్ డాలర్లు, 10గ్రేట్ బ్రిటన్స్ ఫౌండ్స్ 5 సింగపూర్ డాలర్ల చొప్పున ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్తలు ఆనంద్‌కుమార్‌గౌడ్, యాదగిరి, చీర తిరుమలేష్, ఆలయ సిబ్బంది వెంకటయ్య, రమాదేవి, వేణుగోపాల్, అర్చకులు, శ్రీభ్రమరాంబిక సేవా సమితి వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

సైదాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేత అన్నారు. గురువారం సింగరేణి ఆఫీసర్స్‌కాలనీలో నీటి పైప్‌లైన్ల నిర్మాణ పనులను జలమండలి అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ రమ్య పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

సీసీరోడ్డును నాణ్యతతో నిర్మించాలి : కార్పొరేటర్

చంపాపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీసీరోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తిచేయాలని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ ఓల్డ్ విలేజ్‌లో జీహెచ్‌ఎంసీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సురేష్, జలమండలి మేనేజర్ రమ్యభారతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



నందనవనంలోని వార్డు కార్యాలయం ఆవరణలో చెత్త సేకరణ కోసం సిబ్బందికి రిక్షాను అందజేస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

చెత్త సేకరణ కోసం.. రిక్షాల పంపిణీ

చంపాపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ నందనవనంలోని జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం ఆవరణలో గురువారం చెత్త సేకరణ కోసం జీహెచ్‌ఎంసీ తరఫున కార్పొరేటర్ సుజాతనాయక్ ఆరు రిక్షాలను శానిటేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటింటికీ వచ్చే రిక్షాలలో వేయాలని ప్రజలకు సూచించారు. కాలనీలతో పాటు ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ జవాన్ శంకర్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రాజుగౌడ్, చందు, ఎస్‌ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

'మార్కెట్ యార్డును ఉపయోగంలోకి తీసుకురండి'

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తారామతిపేట గ్రామంలో నిరుపయోగంగా మారిన మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ గురువారం మాజీ ఉప సర్పంచ్ గోషిక నరసింహ కమిషనర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొన్ని నెలల క్రితం యార్డును ఏర్పాటుచేసినా ఉపయోగంలోకి తీసుకురాలేదన్నారు. యార్డులో విద్యుత్ దీపాలతోపాటు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అచ్చిన కృష్ణ, కైతపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తవ్విన రోడ్డును బాగుచేయండి

హయత్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయం నుంచి సెంట్ పాల్స్ కళాశాల వరకు పైపులైను కోసం రోడ్డును తవ్వి వదిలేశారని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మంచినీటి పైపు లైను కోసం రోడ్డును తవ్వి, పనులు పూర్తి అయ్యి దాదాపు 45 రోజులు కావస్తున్నా గుంతలను పూడ్చడం లేదన్నారు. ధ్వంసమైన రోడ్డు స్థానంలో కొత్త రోడ్డును నిర్మించాలని ఆయన కమిషనర్‌ను కోరారు.

హైడ్రోపోనిక్ గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సైదాబాద్,. డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేవలం నీటిలో సాగు చేసే అరుదైన హైడ్రోపోనిక్ గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు యువకులను సైదాబాద్ పోలీసులు అరెస్టుచేశారు. చంపాపేటకు చెందిన సాయితేజ(27)బెంగళూరు నుంచి కొరియర్ ద్వారా హైడ్రోపోనిక్ గంజాయిని తెప్పించుకుంటున్నాడు. ఇతడి నుంచి ఇతడి స్నేహితుడు సైదాబాద్‌కాలనీకి చెందిన మధుసూదన్ రెడ్డి(30) కొనుగోలు చేస్తున్నాడు. వీరిద్దరూ గంజాయి తీసుకుని వెళుతుండగా సైదాబాద్ పోలీసులు అరెస్టు చేసి, 30 గ్రాముల సరుకును స్వాధీనం చేసుకొన్నారు.

దొంగలించిన బైకును వదిలి వెళ్లిన దుండగుడు

హయత్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓ దుండగుడు ఇంటి ముందు పార్కు చేసిన బైకును బుధవారం అర్ధరాత్రి దొంగలించాడు. కొద్ది దూరం తీసుకువెళ్లి అక్కడే వాహనాన్ని వదిలేసి పారిపోయాడు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో ఈ సంఘటన జరిగింది. హయత్‌నగర్ వినాయకనగర్ కాలనీలో నివాసం ఉండే మల్లేష్ తన బైకును ఇంటి ముందు పార్కు చేసి నిద్రపోయాడు. బుధవారం రాత్రి దుండగుడు నకిలీ తాళంతో పార్కు చేసిన వాహనాలను తీయడానికి ప్రయత్నించాడు. మల్లేష్‌కు చెందిన బైకు తాళం వెల్లడంతో దుండగుడు బైకును తీసుకుని వినాయకనగర్ కమ్యూనిటీహాల్ వరకు తీసుకెళ్లాడు. ఆ తరువాత బైకును అక్కడే వదిలి పారిపోయాడు. దొంగతనం తీరు మొత్తం స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయింది. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తుండగా బైకు కమ్యూనిటీహాల్ వద్ద కనిపించింది. దీంతో ఆయన ఫిర్యాదు చేయలేదు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ పెంచాలని కాలనీవాసులు కోరుతున్నారు.